లావుడియా, ధుప్ సింగ్. పార్థివ దేహానికి నివాళి అర్పించిన, మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



(శనార్తి తెలంగాణ)న్యూస్, ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం.

నవంబర్, **6.** సింగరేణి మండలం, పరధిలోని భాగ్యనగర్ తండాకు, చెందిన మాదారం స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ వాగ్య తండ్రి లావుడియా ధుప్ సింగ్ మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్‌లి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధుప్ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, సింగరేడి యూనియన్ నాయకులు గుగులోత్ శంకర్, దారావత్ రాంజీ, భూక్య రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, జర్పుల చందర్, బానోత్ వెంకటియా, , గ్రామ పెద్దలు గుగులోత్ నారాయణ, గుగులోత్ కుమార్, గుగులోత్ మోహన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప మనస్సు చాటుకున్న శంకర్ నాయక్.విద్యార్థుల సౌకర్యార్థం యూపీఎస్ పాఠశాలకు ఫ్యాన్ అందజేత



(శనార్తి తెలంగాణ)ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం. నవంబర్, 6.

గుంపెల్లగూడెం గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఈరోజు గ్రామ ఉపసర్పంచ్ భూక్య శంకర్ నాయక్. పాఠశాల విద్యార్థులకు ఫ్యాన్‌ను అందజేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఫ్యాన్‌ను అందించడం అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకుడు గుగులోత్ వీరబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెడ్‌మాస్టర్), ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి సౌకర్యాల కోసం ముందుకు రావడం అభినందనీయం. విద్యార్థుల సంక్షేమమే మన గ్రామ అభివృద్ధికి పునాది!

ఇవాళే ధన త్రయోదశి



మెదక్,శనార్తి తెలంగాణ నవంబర్ 06, ప్రతినిధి:

ఇవాళే ధన త్రయోదశి దేశవ్యాప్తంగా ప్రజలు శుక్రవారం నాడు భక్తిశ్రద్ధలతో ధన త్రయోదశి పర్వదినాన్ని జరుపుకుంటున్నారు. దీపావళి ఐదు రోజుల ఉత్సవాలలో ఇది మొదటి రోజు. ఈ పవిత్ర దినాన భక్తులు సంపదకు అధిదేవత అయిన శ్రీ మహాలక్ష్మి, కుబేరుడు, ఆరోగ్య ప్రదాత ధన్వంతరిని పూజిస్తారు. బంగారం, వెండి వస్తువులు, కొత్త పాత్రలు కొనుగోలు చేయడం అత్యంత శుభప్రదమని భక్తులు భావిస్తారు. సాయంత్రం ప్రదోష కాలంలో లక్ష్మీ పూజతో పాటు, అపమృత్యు దోషాల నివారణ కోసం యమ దీపాన్ని వెలిగించడం ఒక ముఖ్యమైన ఆనవాయితీగా కొనసాగుతోంది.

ఆమనగల్‌లో నూతన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్



ఆమనగల్, శనార్తి తెలంగాణ.

ఆమనగల్ డివిజన్‌లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం ఆమనగల్ విద్యుత్ శాఖ నమీపంలో చురుకుగా పనులు జరుగుతున్నాయి వీలైనంత త్వరగా శుభ్రత పనులు పూర్తిచేసి ట్రాఫిక్ స్టేషన్‌ను ప్రజల సేవల కోసం ప్రారంభించాలి అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ శుభ్రత కార్యక్రమంలో ఆమనగల్ ట్రాఫిక్ సీఐ శంకరయ్య, మున్సిపాలిటీ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, పోలీస్ మరియు పురపాలక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైన్ షాపుల టెండర్లకు పోటాపోటీ

- గ్రంథాలయ భవన నిర్మాణానికి మాత్రం స్పందన కరువు!
- కల్వకుర్తిలో విచిత్ర పరిస్థితి - ఏడు వైన్ షాపులకు 700 దరఖాస్తులు..
- గ్రంథాలయ నిర్మాణ టెండర్లకు ముందుకు రాని కాంట్రాక్టర్లు!



శనార్తి తెలంగాణ, కల్వకుర్తి: పట్టణ అభివృద్ధి, ప్రజల అవసరాల విషయంలో ప్రాధాన్యతలు ఎటువైపు వెళ్తున్నాయనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఒకవైపు వైన్ షాపుల టెండర్లకు భారీ స్పందన లభిస్తుండగా, మరోవైపు విద్యార్థులు, నిరుద్యోగ యువత, పుస్తక ప్రియులకు ఉపయోగపడాల్సిన గ్రంథాలయ భవన నిర్మాణానికి మాత్రం స్పందన కరువవడం ఆందోళన కలిగిస్తోంది.

కల్వకుర్తి పట్టణ పరిధిలోని ఏడు వైన్ షాపుల టెండర్ల కోసం సుమారు 700 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రచారంలో ఉంది. ఒక్కో షాపునకు దాదాపు 100 మంది చొప్పున పోటీపడినట్లు తెలుస్తోంది. అయితే పట్టణంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి సంబంధించి మొదటిసారి టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్ల నుంచి స్పందన రాలేదని స్థానికంగా చర్చ జరుగుతోంది.

ప్రస్తుతం రెండోసారి గ్రంథాలయ భవన నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించినట్లు సమాచారం. ఈసారైనా కాంట్రాక్టర్లు ముందుకొచ్చి నిర్మాణ పనులు చేపడతారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

గ్రంథాలయం అభివృద్ధి ఎప్పుడు?

గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో అవసరం. సరైన వసతులు, పుస్తకాలు, పఠన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. వైన్ షాపుల నిర్వహణకు కనిపిస్తున్న పోటీతో పోలిస్తే గ్రంథాలయ భవన నిర్మాణం విషయంలో నెలకొన్న వరిస్థితి ప్రజల్లో చర్చకు దారితీస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రంథాలయ భవన నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు. విద్య, విజ్ఞానానికి ప్రతీకగా నిలవాల్సిన గ్రంథాలయానికి మహర్దశ ఎప్పుడు పస్తుందో వేచి చూడాల్సిందే!

అమరవీరుల ఆశయాల సాధన కోసం ప్రజా ఉద్యమాలను నిర్మించాలి

-కామ్రేడ్ మండల వెంకన్న
- రావిరాల ఆలేడు గ్రామాలలో కామ్రేడ్ సురేష్ అన్న, గణపతిల స్తూపంపై జెండావిష్కరణ



నెల్లికుదురు, శనార్తి తెలంగాణ, నవంబర్ 04,

నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో కామ్రేడ్స్ సురేష్ అన్న, గణపతిల స్తూపంపై సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలను కొనసాగించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు గడిచినా దేశంలో భూసమస్య పరిష్కారం కాలేదని, పేదల బతుకుల్లో ఆశించిన మార్పు రాలేదని విమర్శించారు.

ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల జీవన పరిస్థితులు మారడం లేదని, ఒకవైపు కార్పొరేట్ శక్తులకు పాలకులు అండగా నిలుస్తుంటే మరోవైపు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు కనీస హక్కుల కోసం పోరాడాల్సిన దుస్థితి కొనసాగుతోందని అన్నారు. గ్రామీణ పేదలు నేటికీ ఉపాధి హామీ పనులపైనే ఆధారపడాల్సి రావడం పాలకుల అభివృద్ధి విధానాల వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అమరవీరుల సంస్మరణ సభలు కేవలం నివాళులకే పరిమితం కాకుండా, వారు ఆశించిన సమసమాజ స్థాపన కోసం ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. విప్లవ పార్టీల నిర్మాణాన్ని బలోపేతం చేస్తూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలను ఐక్యం చేసి దోపిడీ, పీడన, అసమానతలకు వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాలని అన్నారు. అమరవీరుల త్యాగాలకు నిజమైన వారసులుగా వారి పోరాట స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న, జిల్లా నాయకులు చిర్ర యాదన్న, బట్టు చైతన్య, డివిజన్ నాయకులు నక్క యాకన్న, పల్లె రమేష్, గుగులోతు వీరన్న, తారమ్మ, మైబు, వెంకన్న, రమేష్, భూలక్ష్మి, యశోద, యాదమ్మ, సరూప, నరిత, గాద విజయ, చిన్నా, రేణుక, టోనికే వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు..

మహబూబ్‌నగర్‌లో ఏసీబీ వలలో స్పోర్ట్స్ అధికారి, టైపిస్ట్

రూ.3.10 లక్షల క్యాటరింగ్ బిల్లు మంజూరుకు రూ.లక్ష లంచం డిమాండ్
ఇద్దరిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ



శానార్తి తెలంగాణ మహబూబ్‌నగర్, నవంబర్ 6: ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి అడ్డుకట్ట వేయాల్సిన అధికారులే లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న జిల్లా యువజన, క్రీడల అధికారి జక్కు రాజశేఖర్ రెడ్డి, కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న టైపిస్ట్ గోరు ఉమేష్ రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మహబూబ్‌నగర్ ఏసీబీ రేంజ్ అధికారులు నవంబర్ 5న ఈ దాడులు నిర్వహించారు. ఫిర్యాదుదారుడికి సంబంధించిన పెండింగ్ క్యాటరింగ్ బిల్లులను ప్రాసెన్ చేసి, ఆమోదించడంతో పాటు రూ.3.10 లక్షల చెక్కు విడుదల చేయడానికి అధికారులు రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ వెల్లడించింది.

వాలీబాల్ హాస్టల్ భోజన బిల్లుల కోసం లంచం

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (SATG) ఆధ్వర్యంలోని మహబూబ్‌నగర్ వాలీబాల్ హాస్టల్‌లో ఉంటున్న క్రీడాకారులకు ఆహారం నరఫరా చేసినందుకు సంబంధించిన 2026 ఆగస్టు నెల క్యాటరింగ్ బిల్లు చెల్లింపుల విషయంలో ఈ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది.

అధికారి వద్ద రూ.లక్ష స్వాధీనం

ఏసీబీ అధికారులు నిందితుడు జక్కు రాజశేఖర్ రెడ్డి వద్ద నుంచి అతడి సూచన మేరకు మొత్తం రూ.లక్ష లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తాన్ని తనతో పాటు మరో నిందితుడు గోరు ఉమేష్ తరఫున కూడా స్వీకరించినట్లు ఏసీబీ పేర్కొంది. ముందస్తు అవగాహన ప్రకారం ఇద్దరూ లంచం సొమ్మును పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించింది.

ఇద్దరు అధికారులు తమ అధికారిక హోదాలను దుర్వినియోగం చేసి, ప్రభుత్వ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా అక్రమ ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించినట్లు ఏసీబీ తెలిపింది.

న్యాయస్థానంలో హాజరుపరిచిన అధికారులు

నిందితులిద్దరినీ అరెస్టు చేసి, హైదరాబాద్ నాంపల్లిలోని అవినీతి నిరోధక శాఖ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFin Homes Ltd (Sponsor: CANARA BANK)
బ్రాంచ్: ఇంటి నెం 58 ఎంఐజి 1వ అంతస్తు ఫేజ్-2 సైట్ 1 సాతిరెడ్డిపల్లి బైపాస్ రోడ్ సంగారెడ్డి - 502295 ఫోన్ నెం.: 7625079234 ఇ-మెయిల్: Sangareddy@canfinhomes.com, వెబ్‌సైట్: www.canfinhomes.com CIN No. L85110KA1987PLC008699

స్వాధీనత ప్రకటన
(ష్టరాస్తి కొరకు) ((రూల్ 8(1))

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు సదరు చట్టం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన నోటీసులో డిమాండ్ నోటీసును జారీ చేసి, సదరు నోటీసులో తెలిపిన రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/హామీదారులు, సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు, వసూలు తేదీ వరకు అంగీకరించిన రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ సంతకందారు ప్రతి రుణగ్రహీతకు ఎదరుగా తెలిపిన క్రింద వివరించిన ఆస్తిని దిగువ తెలిపిన స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు	ఆస్తి యొక్క వివరణ	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనత తేది
1	1. శ్రీమతి శోభా గంటి భర్త కిరణ్ గంటి (రుణగ్రహీత) 2. శ్రీ కిరణ్ గంటి తండ్రి జ. ప్రభాకర్ రావు (సహ-రుణగ్రహీత) ఇరువురి నివాసం: ఇం.నెం. ప్లాట్ నెం.199-200, పెంట్ హౌస్, రాజేందర్ రెడ్డి నగర్ కాలనీ, విట్నోర్ స్కూల్ దగ్గర తెలంగాణ- 500050	సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇంద్రేశం గ్రామంలోని సర్వే నెం.163లో మొత్తం 133 చ.గ.ల విస్తీర్ణము, ఛక్-సి, ప్లాట్ నెం.సి-28/భాగం దక్షిణ వైపు భాగం, (133.33 చ.గ.లలోని) 66.5 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1025 చ.అ.ల (కామన్ ఏరియాతో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో నివాస గ్రౌండ్ ఫ్లోర్ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: కారిడార్	02-09-2026	రూ.34,45,360/- (ముప్పై నాలుగు లక్షల నలభై ఐదు వేల మూడు వందల అరవై రూపాయలు మాత్రమే) మరియు 02.09.2026 నుండి వర్తించే & ఇతర ఛార్జీలు	05-11-2026
2	1. శ్రీ కిరణ్ గంటి తండ్రి జ.ప్రభాకర్ రావు (రుణగ్రహీత) 2. శ్రీ జ.ప్రభాకర్ రావు తండ్రి జి.గురవయ్య (సహ-రుణగ్రహీత) ఇరువురి నివాసం: ఇంటి నెం: ప్లాట్ నెం.199-200, పెంట్ హౌస్, రాజేంద్రారెడ్డి నగర్ కాలనీ, విట్నోర్ స్కూల్ దగ్గర, తెలంగాణా- 500050	సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇంద్రేశం గ్రామంలోని సర్వే నెం.163లో మొత్తం 133 చ.గ.ల విస్తీర్ణము, ఛక్-సి, ప్లాట్ నెం.సి-28/భాగం దక్షిణ వైపు భాగం, (133.33 చ.గ.లలోని) 66.5 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1025 చ.అ.ల (కామన్ ఏరియాతో కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో నివాస మొదటి అంతస్తు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: కారిడార్	02.09.2026	రూ. 35,57,124/- (ముప్పై ఐదు లక్షల యాభై ఏడు వేల నూట ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)	05-11-2026

సెక్యూర్డ్ అస్తులను విడిపించుకోవడానికి లభించే సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజలను సదరు ఆస్తిలో ఎటువంటి లావాదేవీలు చేయవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము. సదరు ఆస్తితో చేసే ఏ లావాదేవీలైనా, వసూలు తేదీ వరకు ప్రతి ఆస్తికి ఎదురుగా తెలిపిన మొత్తంతో పాటు దానిపై తదుపరి వడ్డీ కూడా CFHL వారి ఛార్జీకి లోబడి ఉంటుంది.

తేది: 06-11-2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: సంగారెడ్డి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్
IndusInd Bank
నెం.1-10-72, 3వ అంతస్తు, అశోక జనార్ధన ఛాంబర్స్, బేగంపేట్, హైదరాబాద్ - 500016.

SARFAESI చట్టం 2002 క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై చట్టంగా వ్యవహరించబడును) క్రింద స్థిరాస్తుల అమ్మకం.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములను దిగువ సంతకందారు వినియోగించుకొనుచూ

ఈ నోటీస్ ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/లకు మరియు హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా/చార్జ్ చేయబడిన దిగువ తెలిపిన ఆస్తిని సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకుని, దిగువ తెలిపిన బకాయిలు మరియు వర్తించే వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైన వాటిని వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన విధంగా ఇ-వేలం ద్వారా విక్రయించబడును. క్రింద వివరించిన విధంగా బ్యాంక్ బకాయిలను వసూలు చేసుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ (ఇకమీదట రూల్స్‌గా వ్యవహరించబడును)లోని రూల్ నెం. 8 & 9 క్రింద "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడును. ఇ-వేలమునకు సంబంధించిన వివరాలు దిగువ తెలుపబడినవి:

రుణగ్రహీత/ హామీదారుల పేరు	బకాయి మొత్తం	భౌతిక స్వాధీనత తేది
1. మెస్సర్స్ బిగ్‌టెక్ టెక్నాలజీస్ & సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా డైరెక్టర్ ఫ్లాట్ నం. 210, రెండవ అంతస్తు, 91, భువన టవర్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ- 500 003. 2. శ్రీ వినయ్ కోట, తండ్రి కోట రామారావు, ఫ్లాట్ నం.1003, బ్లాక్ ఎ, జలవాయు టవర్స్, లోయర్ ట్యాంక్ బండ్ రోడ్, హైదరాబాద్- 500 080. 3. శ్రీ జేమ్స్ జాన్సన్, తండ్రి సుందర్ రావు, ఇంటి నం.18-67, గోపాల్ నగర్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్- 500 047. 4. శ్రీ తుమ్మల మనోజ్ యాదవ్, తండ్రి: టి.అశోక్ యాదవ్, ప్లాట్ నం.35, దివ్య తోకట్ల, హనుమాన్ నగర్ కాలనీ, న్యూ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్- 500 011. 5. శ్రీ సాయినాథ్ గౌడ్ మల్కావరం, తండ్రి హనుమేష్ గౌడ్ మల్కావరం, ఇంటి నం. 6-1-122, అంబికా కాలనీ, హనుమాన్ అలయం దగ్గర, బాలానగర్, హైదరాబాద్ – 500 042. 6. శ్రీమతి ఎం.ఇష్రత్ బేగం, భర్త: జేమ్స్ జాన్సన్, 18-507/ఏ, మొదటి అంతస్తు, మల్లికార్జున నగర్, మల్కాజ్‌గిరి, తెలంగాణ – 500 047.	30.09.2026 నాటికి రూ. 4,25,81,672.18 (రూపాయలు నాలుగు కోట్ల ఇరవై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల డెబ్భై రెండు మరియు పద్దెనిమిది పైసలు మాత్రమే)	19.02.2026

ఆస్తుల వివరణ	రిజర్వు ధర	బయానా మొత్తం
సేల్ డీడ్‌ను అనుబంధ షాప్‌లో నూరించిన మరియు అందలో తెలుపబడిన విధముగా రెండవ అంతస్తు విస్తీర్ణం 3198 చ.అ.లు (20% కామన్ ఏరియాతో కలుపుకొని) విస్తీర్ణమ గల కార్యాలయ నెం.లు 216 & 217 గల సికింద్రాబాద్, సోబీ దేవి రోడ్‌లో ఉన్న 'భవన టవర్స్' కమర్షియల్ కాంప్లెక్స్ మున్సిపల్ నం. 1-2-166 నుండి 193 వరకు (పాత నం. 91)లోని యావమాత్య ప్రాపకవిరక భూమిలో అవిభాజ్య వాటాపై ఫ్లవర్ లేని ఆఫీస్ పోర్షన్ యావదాస్తి. సరిహద్దులు: పిడిఐఎస్ నం. 1180115545; భూమిలో అవిభాజ్య వాటా 20 చ.గ.లు లేదా 16.72 చ.మీ..లు (మెస్సర్స్ బిగ్‌టెక్ టెక్నాలజీస్ & సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున వున్నది) సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం; దక్షిణం: ఆఫీస్ నం.215; తూర్పు: 8 అడుగుల వెడల్పు దారి; పడమర: ఖాళీ ప్రదేశం; "అంగీ దానిపై నిర్మించిన లేదా నిర్మించదోయే భవనాలు, నిర్మాణాలు మరియు దానికి అమర్చబడిన అన్ని స్థిరమైన వస్తువులుసిద్ధింగ్‌లతో సహ.	రూ. 1,86,95,032/- (ఒక కోటి ఎనభై ఆరు లక్షల తొంభై ఐదు వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)	రూ.18,69,504/- (పద్దెనిమిది లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల నాలుగు రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల: రూ. 50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)		

వేలం వివరాలు:
ఆస్తి తనిఖీ : 18.11.2026న ప.02:00 గం.ల నుండి ప.03:00 గం.ల మధ్య
బిడ్ దాఖలుకు చివరి తేదీ : 25.11.2026న సా.04:00 గం.ల వరకు
ఇ-వేలం తేదీ : 26.11.2026న ఉ.11:30 గం.ల నుండి ప.12:30 గం.ల మధ్య (ప్రతి 5 నిమిషాలకు ఆలో పొడిగింపుతో)

తదుపరి వివరాల కొరకు సంప్రదించండి: శ్రీమతి జి.వి.ఎల్. ప్రసన్న, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ & అధీకృత అధికారి, మొబైల్ నెం. 9030929327, ఇమెయిల్: godavarthi.prasanna@indusind.com ;

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు ఇ-వేలంలో పాల్గొనడానికి తమ బిడ్‌లను సమర్పించే ముందు, సంబంధిత ఆస్తి యొక్క ఇ-వేలం/అమ్మకం మరియు ఇతర వివరాలకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటర్స్ వెబ్‌సైట్ అయిన https://www.indusindbank.comలో ఉంచిన లింకును రిఫర్ చేయగలరు. విత్తరు https://www.bankeauctions.com వెబ్‌సైట్‌ను కూడా సందర్శించవచ్చు లేదా దిగువ తెలిపిన విధంగా సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవచ్చును.

వేలం ప్రొవైడర్ పేరు:	మెస్సర్స్ సి 1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,
చిరునామా	గల్ఫ్ పెట్రో కెమ్, బిల్డింగ్ నెం.301, 1వ అంతస్తు, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గుర్గావ్ హర్యానా-122015.
సంప్రదించాల్సిన వ్యక్తి	శ్రీ పి.భరణి కృష్ణ
సంప్రదింపు నెం.	+91 9948182222
ఇ-మెయిల్ చిరునామా	support@bankeauctions.com

ఈ నోటీసు, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రకారం పైన తెలిపిన రుణగ్రహీత/హామీదారులకు జారీ చేయబడిన చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు నోటీసులో భాగంగా కూడా ఉంటుంది.

ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి,
తేది: 06-11-2026 ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)
బ్రాంచ్: ఇంటి నెం. 58, ఎంఐజి, 1వ అంతస్తు, ఫేజ్ 2, సైట్ 1, పాతిరెడ్డిపల్లి, బైపాస్ రోడ్, సంగారెడ్డి - 502295.
ఫోన్ నెంలు. 7625079234, ఇ-మెయిల్: sangareddy@canfinhomes.com
CIN No. L85110KA1987PLC008699

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్)లోని రూల్ 3(1)తో చదవబడుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద

SARFAESI చట్టము క్రింద కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు రూల్ 3కో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలుపబడిన మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ జాబితాలో గల రుణగ్రహీతలు/హామీదారులు (ఇకమీదట "సదరు రుణగ్రహీతలు"గా రెఫర్ చేయబడుదురు)లను కోరుతూ డిమాండ